# ఆడపిల్ల

**ఇంద్రకంటి శోభారాణి**

"నాన్నా! అన్నయ్య దగ్గరనుండి ఉత్తరం వచ్చింది." అంది అప్పుడే వంటింట్లోంచి వచ్చిన రాధిక.

"రాజునుండా ఏందమ్మా చదివివినిపించు" ఆశ ధ్వనించిందా తండ్రిగొంతులో.

ఎందరికో చదువురానివారికి ఇలాంటి ఉత్తరాలెన్నో చదివి వినిపించే రాఘవయ్య మాస్టారు.... ఎందరి బ్రతుకుల్లోనో వెలుగును నింపిన రాఘవయ్య మాస్టారు.... చీకటినే తప్ప మరేమీ చూడలేనిస్థితిలో ఉన్నారిపుడు.

సకల విద్యాపారంగతులైన తన తండ్రి నోటంట అక్షరజ్ఞానంలేని అమాయకుడిలా—"....చదివి వినిపించమ్మా!" అంటూ నిర్జీవమైన కళ్ళతో శూన్యంలోకి చూస్తూ అడుగుతూంటే గుండెల్లో దేవినట్టయ్యింది రాధికకి.

పూజ్యులైన నాన్నగారికి—

మీరు పంపించమన్న వంద రూపాయలు పంపడానికి వీలుపడదు. మీ జీతం మీకూ—చెల్లికి సరిపోనపుడు—నా ఒక్కడి జీతంతో నా నలుగురు పిల్లలూ, నా భార్యా, నేను ఎలా బ్రతకాలి?.... అయినా సిటీ ఖర్చులు మీకేం తెలుస్తాయి? ప్రతీది డబ్బుపెట్టి కొనాలి. ఈ వృద్ధాప్యంలో మిమ్మల్ని చూసుకోవడానికి వీలులేకుండా చేసారుగా గుమాస్తాగాడ్ని. ఇంటి నుండి వస్తూ ఉద్యోగం చేదామనుకుంటే వచ్చిపోయే ఖర్చులకేసరిపోదు జీతం. దీనికంతకూ కారణం మీరే. మరి అనుభవించాల్సిందే!

మీ కుమారుడు

రాజు.

కాళ్ళు పట్టినదానికన్నా ఎక్కువగా బ్రతిమాలుతూ నాన్న వ్రాసిన ఉత్తరానికి అదీ.... ఆప్యాయంగా అన్నయ్య వ్రాసిన జవాబు.

"రాధీ! వినిపించవేంటమ్మా?" తండ్రి గొంతులో ఆత్రుత.

"మీరు లేచాక చదివి వినిపిద్దామనుకుని ఇక్కడే పెట్టాను. కవిపించక్లేదునాన్నా!" అది వినిపించే ధైర్యంలేక అబద్ధమాడింది.

"ఆహా!"—ఆశతో లేచి కూర్చున్నవాడలా మళ్ళీ చతికిలబడ్డాడు మంచంమీద.

రాధికకి దుఃఖం పొంగుకొచ్చింది. కళ్ళు తుడుచుకుని..."నాన్నా! నేను మంచినీళ్ళకెళ్తున్నాను. జాగ్రత్త!" అంటూ భుజాన బిందె వేసుకుని బయట అడుగు పెట్టింది.

"మాస్టారున్నారా?" గుమ్మందగ్గర నిలబడ్డ పొతికేళ్ళ సూరం అడిగాడు. చిన్నపుడు రాఘవయ్యగారి ప్రియ శిష్యుడు సూర్యం.

"ఉన్నారు. లోపలకెళ్ళండి!" లోపలికెళ్ళడానికి దారిచ్చి నీళ్ళకోసం వెళ్ళింది.

గుమ్మంవైపే చూస్తున్న మాస్టార్ని చూసి చిరునవ్వు నవ్వుతూ నమస్కరించాడుసూర్యం.

మాస్టారునుండి ఎటువంటి రెస్పాన్సు లేకపోయేసరికి ఆశ్చర్యంతో మరో నాలుగడుగులు ముందుకేసాడు. తన ఉనికినే గమనించినట్టులేను.

"మా...స్టా...రూ!" గొంతు పెగల్చుకుని పిలిచాడు సూర్యం.

కళ్ళు తెలుపుకుని కళ్ళు టపటపలాడించాడు రాఘవయ్య. ఏ భావాన్ని వ్యక్తంచేయలేని ఆ కళ్ళని మరింత పెద్దవిచేస్తూ—"ఎవరూ?... ఎవరు నాయనా?" అడిగాడు.

మాస్టారి పరిస్థితి ఏమిటో అర్థమయ్యింది.

"నేను మాస్టారూ! సూర్యాన్ని. పెదాపురంలో పనిచేసేప్పుడు-'సీతక్కా'-అనిపిలిచేవారే! ఆ సీతమ్మ కొడుకుని."—సూర్యంగొంతు వణికింది.

"నువ్వటోయ్ సూర్యం! రా నాయనా! ఇలా...ఇలా దగ్గరగారా!" చిన్నపిల్లాడిలా చేతులు చాస్తూ పిలిచాడు. మాస్టారి కంట్లో నుండి కన్నీరు రావడంచూసి ఒక్క పరుగున వెళ్ళి కళ్ళు తుడిచాడు.

"మాస్టారూ! మీరేడవకూడదు.... మీరేడవకూడదు!" గట్టిగా వాటేసుకున్న మాస్టారు వీపు నిమురుతూ చెబుతున్నా.... మాస్టారి దయనీయ పరిస్థితికి దుఃఖం ఆగలేదు సూర్యానికి.

"ఏడుపుకాక నా బతుక్కి ఏం మిగిలింది సూర్యం? పెళ్ళాం పిల్లల్ని తీసుకొని రెక్కలొచ్చిన పక్షిలా వాడెళ్ళిపోయాడు. ఇంట్లో వయసొచ్చిన ఆడపిల్ల. దానికి రక్షణ నివ్వాల్సిన నేనే దాని దయాదాక్షిణ్యాల మీద బ్రతుకుతున్నాను. పక్షి పిల్లలకి కాపలా ఉంచిన గ్రుడ్డి గ్రద్ధ కథ నీకు తెలియందా? ఏ పొదలో పిల్లి పొంచుందో? .... నవ్వుతూ ఎలా గయ్యా వుండేదీ?" గొంతు జీరబోయింది రాఘవయ్యది.

"అంత మాటనకండి మాస్టారూ! మీ అమ్మాయి బాగోగులు నేను చూసుకుంటాను".

"నిజంగానా సూర్యం!" ఆశగా అడిగాడు రాఘవయ్య.

కొంచెం లోతుగా ఆలోచిస్తే.... మరో అర్థం స్ఫురించింది. మాస్టారి అంతరార్థమూ అదే.

"అంతకన్నానా మాస్టారూ! జాతిరత్నాన్ని ఇస్తానంటే కాదనేవెర్రిబాగుల వాడుంటాడా? ..

**కూతురు ఒక్కతే కష్టపడుతోంటే కన్నకడుపు తీపి మంచంమీద కూర్చోనివ్వలేదు క్రింద గడ్డపేలికలాగ అస్పష్టంగాకనబడటంచూసి తీసిదండెంమీద వేద్దామనుకుని మంచం మీదనుండి లేచివచ్చాడు రాఘవయ్య నేలమీద చేయి పెట్టబోయాడు అప్పుడే దేవుడిలా వచ్చాడు సూర్యం**




మీరు మా అమ్మని "సీతక్కా" అని మాట వరసకు పిలిచినా ఆ బంధుత్వాన్ని ఎందుకు శాశ్వతం చేయకూడదూ?"

ఆ మాటలు కొండంత ధైర్యాన్నిచ్చాయి రాఘవయ్యకి. ఉద్యోగ రీత్యా పెద్దాపురం ట్రాన్స్‌ఫర్ అయినప్పుడు మగదిక్కు లేని సీతమ్మ సంసారానికి తమ్ముడై అండగా నిలిచాడు. చదువులో చాకులాంటి కుర్రాడు సూర్యానికి మంచి ప్రోత్సాహమిచ్చాడు. అడపా దడపా ఆర్థిక సహాయం కూడా చేసాడు. ట్రాన్స్‌ఫరయి సొంతవూరొచ్చినా రాకపోకలు తగ్గలేదు ఆ రెండు కుటుంబాల మధ్య. కాల

చక్రంలో పదేళ్ళు గడిచాయి. పట్నం చదువులు చదివి ప్రస్తుతం వేలు సంపాదించే ఉద్యోగంలో ఉన్నాడు సూర్యం.

అంతలా అదృష్టం గుమ్మం ముందు నిలబడితే కాదని ఎలాగనడం. "ఈ జన్మకిది చాలు సూర్యం! ఇక నేనేమయి పోయినా పరవాలేదు. నా చిట్టితల్లి చాలా అదృష్టవంతురాలు" సుదీర్ఘశ్వాస వదుల్తూ గుండెలమీద చెయ్యేసుకున్నాడు తృప్తిగా.

"మీకేమీ అవదు మాస్టారూ! సిటీలో నాకు తెలిసిన ఐ స్పెషలిస్టున్నారు. మధ్యలో పోయిన చూపే కదా! తప్పకుండా చూపొస్తుంది మీకు" అన్నాడు.

* * *

ఆపరేషన్ థియేటర్‌లోకి తీసుకెళ్ళారు రాఘవయ్యని. కిటికీ దగ్గర నిలబడి చూస్తున్న రాధికకు టేబుల్‌పైన పడుకోబెట్టిన తండ్రి స్పష్టంగా కనబడుతున్నాడు.

మందులు తేవడానికి బజారుకెళ్ళిన సూర్యం ... కిటికీ దగ్గర నిలబడి ఏడుస్తున్న రాధికను చూసి....

"రాధికా! ఆపరేషన్ చేస్తూంటే అలా ఏడవకూడదు!" భుజాలు పట్టుకుని వార్డులోని రాఘవయ్య బెడ్ దగ్గరకు తీసుకొచ్చాడు.

"సూర్యం మా నాన్నకి చూపొస్తుందా?" కన్నీళ్ళతో బేలగా అడుగుతోంటే వేదాంతిలా నవ్వాడు సూర్యం.

దిండులో ముఖంపెట్టి వెక్కిళ్ళు పట్టి ఏడుస్తోన్న రాధికను ఎలా ఊరడించాలో తెలియలేదు.

"రాధికా! భగవంతుడు మంచివాళ్ళకెప్పుడూ అన్యాయం చేయడు. మాస్టారికి తప్పకుండా చూపొస్తుంది" ఓదార్పుగా అన్నాడు.

"థాంక్యూ సూర్యం! .... థాంక్యూ!" అంది.

"థాంక్స్ చెబుతూ కూర్చోవడం కాదు. మాస్టారిని తీసుకొచ్చే టైమయ్యింది. ముందా కళ్ళు తుడుచుకుని బెడ్ సరిచేసి పెట్టూ, నేవెళ్ళి కాఫీ పట్టుకొస్తాను" అన్నాడు.

"ఎంత మెత్తటి మందలింపు!.. ఈ రోజుల్లో కూడా ఇలాంటి స్టూడెంట్సుంటారా?" ఆశ్చర్యపోయింది రాధిక. అదే సుగ్రీవాజ్ఞలా లేచి మెత్తగా పడక వేసింది తండ్రికోసం.

ఆపరేషన్ చేసిన కంటికి కట్టుకట్టి బెడ్‌మీద పడుకోబెట్టారు రాఘవయ్యని. తలవైపు స్టూలేసుకుని కూర్చుంది రాధిక.

"రాధీ! నాకు చూపొస్తుందమ్మా... రిటైరయ్యేప్పుడు వచ్చే గ్రాచ్యుటీతో ఘనంగా నీ పెళ్ళి చేస్తాను..."

ఆపరేషన్ చేసి అరగంటయినా కాలేదు. అప్పుడే ఆశాసౌధాలు నిర్మించుకుంటున్నాడా తండ్రి.

ఆపరేషన్ చేసాక ఒక రోజంతా స్పృహ వుండదని ప్రక్క పేషెంటు తాలూకు మనిషి చెప్పగా వింది రాధిక. "ఆపరేషన్ చేసేపుడు కూడా ఇలాగే స్పృహలో ఉండుంటారు!" ఆ తాలూకు బాధని ఊహించుకుని కంపించి పోయింది రాధిక.

"నాన్నా! మీరెక్కువగా మాటాడకూడదు. నరాలు కదుల్తాయి!" తండ్రి నోటికి చెయ్యడ్డు పెట్టింది.

ఫ్లాస్క్‌ను భూజాన వ్రేళాడేసుకుని వచ్చాడు సూర్యం.

పాలు త్రాగించడమయ్యాక ప్రక్కనే కూర్చుని పైకి చూస్తూ ఏదో ఆలోచిస్తున్నాడు సూర్యం.

టిఫిన్ చేస్తున్న రాధిక చూపు తండ్రిమీద పడింది. కంటికి కట్టిన కట్టుని ఊడదీసే ప్రయత్నం చేస్తున్నాడు.

"నాన్నా!" అంటూ పెద్దగా కేకపెట్టి చెయ్యిని పట్టేసింది.

"అబ్బా! కన్ను సలుపుతోంది!"— ఆ చేత్తోనే ఒక్కతోపు త్రోసాడు రాధికను.

ఈసారి సూర్యం మాస్టారి రెండు చేతులూ

---

కొత్త శీర్షిక ప్రారంభం!

## ప్రమాదాలు-ఫస్ట్ ఎయిడ్

డాక్టర్ శ్రీరంగం

# ప్రమాదాలూ-వాటి ప్రతిఘటనలు

మనం చదివి పారేసే విషయాలు కొన్ని ఉంటాయి. చదివి జ్ఞాపకం పెట్టుకునే విషయాలు కొన్ని ఉంటాయి. చదివి జ్ఞాపకం పెట్టుకుని అవసరం వొచ్చినప్పుడు ఆచరించవలసిన విషయాలు కొన్ని ఉంటాయి. అలాంటి విషయాలకు సంబంధించిన వస్తువుల్లో మనం బ్రతుకుతున్నా వాటినించి హాని సంభవించినప్పుడు "అయ్యో పాపం!" అని ఆరాటంతో ఆందోళన పడడమే తప్ప మరియేం చేయలేం.

ఆ చెయ్యలేక పోవడానికి నష్టపరిహారం.

నిండా నూరేళ్ళు బ్రతకవలసిన ప్రాణంతో చెల్లిస్తాం.

ఈ ప్రాణాంతక అపాయాలు ఎక్కడో లేవు.

మన ఇంటోనే మనకు అతి సమీపంలోనే ఉన్నాయి.

వీటితో సహజీవనం చేస్తున్నా మనం అజాగ్రతతో ఉన్నప్పుడు వీటివల్ల సంభవించే ఘోరాలు గుర్తించలేం.

మన నిత్యావసరాలు, కిరోసిన్ వంటచెరుకు, సబ్బులూ, పౌడరూ అయోడిన్, గమాక్సిన్, టిక్ ట్వెంటీ, తలనొప్పి బిళ్ళలూ, పెయింటు, ఆవదం, టర్పెయింటైన్, పొటాషియం పెర్మాంగనేట్-వీటితో ప్రమాదం సంభవిస్తే?

అలా యాక్సిడెంటల్‌గా తీసుకుని అపాయాలకు గురి అవుతూన్న వారి గురించి పేపర్లలో చదివినా దురదృష్టవంతులు అని కొట్టిపారేస్తాం తప్ప ఆ దురదృష్టవంతులు మనం కూడా కావచ్చు అని అనుకోం.

తేళ్ళూ, జర్రులూ, పావులూ, పాలెపురుగులూ, మనిషిని కుట్టేంత దూరంలో మసలుతున్నా మనం పట్టించుకోం.

ఇవే కాకుండా జిల్లేడూ, కుక్కగొడుగులూ, ఆవుదం చెట్లూ గన్నేరూ లాంటి ఎన్నో ఎంతో విషపు మొక్కలు అతి సమీపంలో ఉన్నా శ్రద్ధవహించం.

ఇవి అన్నీ ప్రమాద భరితమైనవే.

అనుక్షణం మనం లోనయే ప్రమాదాలు అతి సమీపంలో ఉన్నా వీటివల్ల ప్రమాదాలు సంభవించినప్పుడు- పేషంట్లని ప్రమాదం

వచ్చేసి— "మాసారూ ! ఏమిటీ పని ?" చనువుగా మందలించాడు.

"కన్ను సలుపుతోందయ్యా సూర్యం ! చాలా బాధగా ఉంది. ఈ కట్టు తీసెయ్ !"

"మాస్టారూ ! ప్లీజ్ ఈఒక్కరోజు ఓపిక పట్టండి !" బతిమాలుతున్నాడు సూర్యం.

అరగంటవరకు నిద్రరాకపోతే వేయమని డాక్టరు ఒక నిద్రమాత్ర ఇచ్చాడు. గంటయినా మాస్టారికి మత్తు రాకపోయేసరికి ఆ మాత్ర వేసాడు సూర్యం.

కాసేపటికి మెల్లిగా నిద్రలోకి జారుకున్నారు రాఘవయ్య.

బిక్కచిక్కి గోడవారగా నిలబడ్డ రాధిక.... "సూర్యం !....ఏ జన్మలో బంధమో నీ విలా సహాయం చేయడం." కృతజ్ఞతగా సూర్యం వైపు చూస్తూ అంది.

"చెప్పనా ! ఏడేడు జన్మలబంధం !" లోతుగా ఆమెవైపు చూస్తూ అన్నాడు.

* * *

హాస్పిటల్ నుండి డిశ్చార్జ్ చేసారు రాఘవయ్యను. వారం రోజులకి కుట్లు విప్పారు. మరో వారం పోయాక మళ్ళీ రమ్మన్నారు.

మాస్టారికోసమని సూర్యం పెట్టుకున్న సెలవులు అయిపోయాయి. వృత్తిరీత్యా మళ్ళీ వెళ్ళాలి. అందుకే వెళ్ళిపోయాడు.

డాక్టర్ రమ్మన్న రోజున మళ్ళీ వెళ్ళారు రాఘవయ్య, రాధిక. ఐదారు గంటల నిరీక్షణానంతరం పిలుపొచ్చింది. టార్చ్‌వేసి కంటిని పరీక్షించారు. కంట్లో డ్రాప్స్‌వేసి కంటి నరానికి ఇంజక్షనిచ్చారు. కంటికి సంబంధించిన డ్రాప్స్ నొప్పి తగ్గడానికి వేరే మెడిసిన్స్ వ్రాసిచ్చి, నొప్పి తగ్గేంతవరకూ ఉప్పుతో కాపుకాయమని సలహా ఇచ్చి పంపించేసారు.

అలా కాలచక్రంలో అయిదారు నెలలూ గడిచిపోయాయి. ప్రతి వారమూ— అదే నిరీక్షణ..., అవే పరీక్షలూ..., అదే ట్రీట్‌మెంటు..., అవే మందులు వ్రాసివ్వడం..., అదే సలహా.

ఒక సం॥రము తరవాత— చేయాల్సిన పరీక్షలు చేసి, రకరకాల కళ్ళజోళ్ళు పెట్టి చూసి... 'ఇక లాభం లేదన్నట్టుగా పెదవి విరిచాడు డాక్టరు.

"రాఘవయ్యగారూ ! మీ ట్రీట్‌మెంటంతా అయిపోయింది మీరింక రావక్కర్లేదు !" చావు కబురు చల్లగా చెప్పాడు డాక్టర్.

'మీరు నెలరోజులకల్లా పేపరుచదువుతారు'- అన్న ఆ డాక్టరే మీకీ అంధత్వం తప్పద'ని ఎంత ఖచ్చితంగా చెప్పాడూ ?? పగవాలేదు. ఏ ఎండకా గొడుగు పట్టేరకాలు డాక్టర్లలోనూ ఉన్నారు.

అనుభవం నేర్పిన పాఠానికి తెంపలేసుకుని నిరాశగా ప్రక్కనే నిలబడ్డ కూతురి చెయ్యందుకుని లేచాడు రాఘవయ్య

చీమలబారులా క్యూలో నిలబడ్డ పేషంట్లని చూసింది రాధిక—"ఏవండీ ! ఈ డాక్టరు మేకవన్నెపులి. తీయటి మాటలు చెప్పి జలగలా మన దగ్గర డబ్బులాగడమే వీడిపని... లాగాల్సిందంతా లాగి వచ్చిందార్చి వెళ్ళమన్నాడు. పదండీ ! ఈయనగారి ప్రతాపాన్ని ఊరూరా దండోరా వేయిద్దాం ! మేము తెలియకేదో మోసపోయాం— మీరు మోసపోవద్దు !.... మరెవరూకూడా మోసపోవద్దు !" అని గట్టిగా అరవాలనుకుంది. కాని తండ్రి నేర్పిన సంస్కారం అడ్డొచ్చింది.

"రాధి ! ఇదంతా మన నుదుటిగాత తల్లీ ! ఎవరిననీ లాభంలేదు. మనలాంటి త్రిశంకు సంతతి వాళ్ళకు అన్నీ అనుకొన్నట్టుగా జరగవు మరి. పద !"—బయటకు దారితీస్తూ అన్నాడు రాఘవయ్య.

రాధికకు దుఃఖం ముంచుకొచ్చింది. గతంలోని ఒక్కో సంఘటన భూతద్దంలోంచి భయపెట్టసాగింది.

* * *

కూతురు ఒక్కతే కష్టపడుతోంటే కన్న కడుపు తీపి మంచంమీద కూర్చో నివ్వలేదు.

---

నించి అతి ప్రమాదంలోకి గురి కాకుండా వైద్యునికి అప్పచెప్పే విధి మనమీద ఉంది అని మరచి పోతున్నాం.




దూరంలో ఎక్కడైనా పిక్నిక్‌కి వెళ్ళినప్పుడు, అక్కడ మన పిల్లలకు ఎండదెబ్బ కొట్టి, వాళ్ల పెనంలా కాలిపోతే సంధి ప్రేలాపన మొదలుపెడితే వాళ్ళను వైద్య సహాయానికి అందించేటప్పటికి కనీసం రెండుగంటలు పట్టొచ్చు. అప్పటిదాకా, ఆందోళన పడుతూ కంగారులో చేయకూడని పనిచేస్తూ, పరిస్థితిమెరుగుపరిచే దోహదప్రక్రియలను చేయడం కంటే, పరిస్థితిని చెడగొట్టి రోగికి అపకారం చేసే పనులే చేస్తాం.

ఎంతోమంది పిల్లలుముఖ్యంగ ఎండాకాలంలో, చెరువులోనూ, బావుల్లోనూ, స్విమ్మింగ్‌పూల్‌లలోనూ, లేకపోతే నదుల్లోనూ, యీతకు బయలుదేరుతారు. వాళ్ళో సారి వాళ్ళు మునిగిపోవచ్చు.

కొన ఊపిరిలో ఉన్నవాళ్ళను బయటికి తీసి, నీళ్ళు కక్కించి, నోటితో ఊపిరి అందించి, మొదట ఊపిరి అందేటట్టుచేసి డాక్టరు దగ్గరికి తీసుకెళ్ళలేగాని, మునిగిన వాడిని లాగిన వెంటనే భుజంపై వేసుకుంటూ ఆసుపత్రికి తీసుకెళ్ళితే అప్పటిదాకా...

అనుక్షణం కాలంతో పరిగెత్త వలసిన క్షణాలు అవి.

అలాంటి సమయంలో కొన్ని చిన్న విషయాలు తెలిసిఉంటే... కొన్ని జీవితాలు నిలబడ్తాయి.

యీ క్షణం చెయి జారిపోతే తిరిగి ఆక్షణం ఎన్నటికీ రాదు కాని ఆ క్షణంలో పోగొట్టుకున్న వాళ్ళుమాత్రం శాశ్వతంగా గుర్తుండి పోతారు.

చిన్నదీపం సైతం కొండంత వెలుగీయక పోయినా, కొద్దిపాటి వెలుగునిచ్చి కొంత చీకటి నయినా పారద్రోలుతుంది. అలాగే అతిసాధారణమైన కొన్ని పనులు కొన్ని ఇళ్ళు వెలిగిస్తాయి.

జీవితం వొకవరం. అయితే యీ జీవితం పాలిట శాపం అజ్ఞానం. యీ శాపమే ఆ వరాన్ని లాక్కొకుండా ఉండాలంటే......

*

## హిప్నాటిజం నేర్చుకోండి

వినోద ప్రదర్శనలకు, వ్యాధులను నయం చేయుటకు స్వయంగాగాని, పోస్టుద్వారాగాని నేర్చుకోవచ్చు. వివరములకు రు. 5/- లు ఎమ్.ఓ. చేయండి. ఆదివారములు స్వయంగా సంప్రదించండి.

డాక్టర్ వాసు, 3-4-416 బసంత్ టాకీస్ రోడ్
కాచీగూడా, హైదరాబాద్-500027

(CA-1026)

## పవిత్ర రుద్రాక్ష

1 నుండి 14 ముఖములు గల పవిత్ర రుద్రాక్షలు, చందనం, తులసి పసుపుపచ్చ మరియు గులాబిరంగుల జపమాలలు శిలాజిత్తు, గోరోజనం, దక్షిణావర్తి శంఖము అదృష్టమును కల్పించే శ్రేష్టమైన రాళ్ళు లభించును. కోరినవారికి ధరలపట్టి పంపబడును. హిందీ లేక ఇంగ్లీషులో వ్రాయండి

**Shree Jagdamba Bhawan**
**(A.M.) Sonepat-131 001.**

డైరెక్ట్ B.A. B.Com
పాస్ గ్యారంటీ

ఆంధ్రా యూనివర్శిటీ
B.A., B.Com.,
పరీక్షలకు ఉత్తమ
పోస్టల్ / ఓరల్ శిక్షణ
వివరములకు రు 3/- M.O చేయండి

**విజయా**
**ట్యుటోరియల్ కాలేజి**

గూడూరు-నెల్లూరు జిల్లా



నరముల బలహీనత,
చర్మవ్యాధులు
మొదలగు దీర్ఘ
వ్యాధులకు
అనుభవముగల
ఆయుర్వేద వైద్యులు

**Dr. B. H. HANUMANTHA RAO**
(Regd.)

ప్రతినెలలో నెల్లూరు అజంతా లాడ్జి (ట్రంకురోడ్)
3, 4, 5, 6 తేదీలలో కాలింపు కలదు.

**ఆశా క్లినిక్**

విజయాటాకీస్ వద్ద, విజయవాడ-2

క్రింద గుడ్డపేలికలాగ అస్పష్టంగా కనబడటం చూసి తీసి దండెంమీద వేద్దామనుకొని మంచం మీదనుండి లేచివచ్చాడు రాఘవయ్య. నేలమీద చెయి పెట్టబోయాడు. అప్పుడే దేవుడిలా వచ్చాడు సూర్యం.

"మాస్టారూ!" అంటూ ఒక్క పరుగున వచ్చి రాఘవయ్యని ప్రక్కకి జరిపాడు.

"మీకేం పిచ్చా మాష్టారూ! పామును పట్టుకుంటున్నారా?" వగరుస్తూ అడిగాడు సూర్యం.

"గుడ్డ పేలికను కున్నానయ్యా!.... అది పామా?" అప్పుడు భయమేసింది రాఘవయ్యకు

* * *

రాఘవయ్యకి రిటైర్‌మెంట్ దగ్గర పడిందని, స్వంతఊరికి దగ్గరలోనే వున్న మరో ఊరికి ట్రాన్స్‌ఫర్ చేసారు. ఆదంతా అలవాటైన దారే గనక మసక మసకగా చూపున్నప్పటికీ సైకిల్‌మీదే వెళ్ళేవాడు.

రాఘవయ్య పరిస్థితి తెలుసున్న వాళ్ళెవరైనా ఎదురైతే తప్పుకుని దారిచ్చేవారు. ఒక్కోసారి కాలినడకన వెళ్ళేబాటసారులకు డాషిచ్చి వాళ్ళ చేత చివాట్లుకూడా తిన్నాడు. దూరంగా ఎవరో వస్తున్నట్టుగా అలికిడైతే చాలు అరమైలు దూరంనుండే బెల్ మ్రోగించుకుంటూ వెళ్ళేవాడు. ఒక్కోసారి ఎవరో వస్తున్నట్లు భ్రమపడి బెల్ మోగించేవాడు. రోడ్డు ప్రక్కగా ఉన్న పశువుల కాపర్లు— "ఎవరు లేకున్నా గూడ ఘంట గొడ్తడేందో!" వాళ్ళలోవారు నవ్వుకోడం చూసి ఏడుపొచ్చేది రాఘవయ్యకి. కాసేపు సైకిల్ పట్టుకుని నడిచేవాడు.

ఊరుదాటగానే కొంతదూరానికి ఒక మలుపుంది. ప్రతిసారి ఆ మలుపు దగ్గరగా దిగి నడిచేవాడు. ఒకసారి ఇంకా ముందే వుందిగా బోలనుకుని అలానే వెళ్ళాడు. మలుపు దగ్గరున్న కిలోమీటర్లు సూచించే రాయికి గ్రుద్ది... ఎగిరి పక్కనేవున్న ముళ్ళపొదలోపడ్డాడు.

కొద్దిదూరంలో పొలంపన్లు చూసుకుంటున్న రైతులు కొందరు అది చూసి పరుగుపరుగున వచ్చారు. రాఘవయ్యను లేపి రోడ్డుమీదకు తీసుకొచ్చారు. శరీరమంతా కంప గీరుకుపోయింది. అక్కడక్కడ ముళ్ళుకూడా గ్రుచ్చుకున్నాయ్. చొక్కా, ధోవతి చిరిగాయి.

"అయ్యా! నన్ను ... కాస్త మా ఇంటి వరకూ దిగబెడతారా?" బ్రతిమిలాడుతున్నట్టుగా అడిగాడు వాళ్ళని.

ఒకరు రాఘవయ్యను, మరొకరు సైకిల్‌ని ఇంటివరకూ నడిపించుకొచ్చి రాధికకు అప్పగించి వెళ్ళారు.



## సెలవ్

ఆవాడకు రోజూ ఓ ముష్టివాడు క్రమం తప్పకుండా వచ్చేవాడు. అయితే ఓ రోజు వాడు ఇంకో ముష్టివాడ్ని వెంటబెట్టుకొచ్చి ఇళ్ళన్నీ చూపిస్తూ ఏదో చెబుతున్నాడు.

వెంటనే వెంకట్‌కి అనుమానం వచ్చింది. "ఏమిటి సంగతి?" అని అడిగాడు

"నేనో నాలుగు రోజులు సెలవులో వెళుతున్నా అంచేత నా ఇళ్ళన్నీ వీడికి అప్పగిస్తున్నా...." చెప్పాడా ముష్టివాడు.

—గురు (హైద్రాబాద్)

"అమ్మా! ఒళ్ళంతా కంపగీరుకుపోయింది...ముళ్ళుకూడా గ్రుచ్చుకున్నాయ్"!— ఒళ్ళో పడుకుని చిన్నపిల్లాడిలా చూస్తున్న తండ్రినిచూసి గుండెలవిసేలా ఏడ్చింది రాధిక.

* * *

రాఘవయ్య దయనీయస్థితికి గవర్నమెంటువారు దయతలచి స్వంతఊరికే ట్రాన్స్‌ఫర్ చేసారు. ఏడవతరగతి వరకూ ప్రతిపాఠం కంఠస్థం రాఘవయ్యకి. ఏ పాఠమైనా మంచినీటి ప్రాయంగా చెప్పగలరు. వెళ్ళిన ప్రతిచోటా "రాఘవయ్య మాష్టారు వెళ్ళిపోతున్నారంటే గుక్కపెట్టి ఏడ్చేవారు విద్యార్థులంతా. ప్రతి విద్యార్థికీ 'రాఘవయ్య మాష్టారు' అంటే దేవుడు. ఆయన మాటే వేదవాక్కు వారికి.

ఇవి మచ్చుకు కొన్ని సంఘటనలు మాత్రమే. అలాంటి సంఘటనలు కోకొల్లలు.

"భగవాన్! మళ్ళీ కష్టాలు తప్పవా..?" పూజాగదిలోని విగ్రహాలముందు కూర్చుని గుండె భారం తగ్గేంతవరకు ఏడ్చింది రాధిక. తనివితీరా ఏడ్చాక దేవుడ్ని తిట్టింది...., పూజా పునస్కారాలు మానుకుంది.

ప్రపంచ ఖ్యాతిగాంచిన — డాక్టరుగారి ఆధ్వర్యంలో ఉచిత నేత్ర చికిత్సా శిబిరం ఏర్పాటవుతున్నదీ అంటే ఆశ మళ్ళీ చిగురించింది.



## వాచీల ఖైదు

ముగ్గురు రష్యన్ కార్మికులు ఓ జైల్లో కలుసుకున్నారు.

"నావాచీ ఆలస్యంగా తిరుగుతోంది. అంచేత ఫ్యాక్టరీకి ఆలస్యంగా వెళుతున్నా. దాంతో నన్ను సోమరిపోతుగా పేర్కొన్నారు" చెప్పాడో ఖైదీ.

"నా గడియారం ఫాస్ట్‌గా తిరుగుతుంది. దాంతో నేను ఫ్యాక్టరీకి అందరికన్నా ముందు వెళుతున్నా. అందుకు నన్ను పారిశ్రామిక గూఢచారిగా అనుమానించారు" అన్నాడు రెండో ఖైదీ.

"నా విషయం ఇంకా సీరియస్. నేను ఎప్పుడూ సరిగ్గా టైముకు వెళ్ళడంతో— నా గడియారం అమెరికాలో తయారైందని గమనించారు. అంతే, నన్ను అమెరికన్ గూఢచారిగా అరెస్ట్ చేశారు" అన్నాడు మూడో ఖైదీ.

—కిషన (హైద్రాబాద్)

ఏ పుట్టలో ఏ పాముందో ....తన అదృష్టాన్ని పరీక్షించుకోవడానికి మళ్ళీ వెళ్ళాడు రాఘవయ్య.

ఆపరేషన్‌కి సిద్ధం చేసారు రాఘవయ్యని యూరిన్ టెస్ట్, బ్లడ్ టెస్ట్ రిజల్టు రావడమే ఆలస్యం-ఆపరేషన్ థియేటర్‌లోకి వెళ్ళడానికి.

అనుకున్న కాగితాలు వచ్చాయి. వాటిని పరిశీలించిన డాక్టరు పెదవి విరిచాడు.

"రాఘవయ్యగారూ ! మీకు షుగరుందండీ! ఆపరేషన్ చేయడానికి వీలుపడదు." అన్నాడు.

రాఘవయ్య నవనాడులూ కృంగి పోయాయి ఆ మాటలకు.

"మీరేం దిగులు పడకండి! మీ జబ్బు స్టార్టింగ్ స్టేజ్‌లోనేవుంది కాబట్టి కొన్ని రోజుల్లో దీన్ని కంట్రోల్ చేసి ఆపరేషన్ చేస్తాను !" అమృతపు జల్లులు కురిపిస్తూ అన్నాడు డాక్టరు.

షుగరు కంట్రోలవడానికి డాక్టరు వ్రాసిచ్చిన మందులు వాడుతున్నాడు రాఘవయ్య.

"అదన్నమాట పొరపాటు ! తనకు షుగరుందీ.... లేందీ పరీక్షించకుండానే చేసారన్నమాట ఆపరేషన్. ఈ జబ్బుంటే చిన్న గాయమే మానంది ఇదేం మానుతుందీ ?— ఒక కన్నుకు బదులు ఇంకో కన్ను తీసేయడం కన్నా ఇదేమంత పెద్ద వింతనిపించలేదు రాఘవయ్యకి.

రెండవసారి విజయవంతంగా ముగిసింది రాఘవయ్యగారి కంటి ఆపరేషను. పదిహేను రోజులకల్లా కంటికి లావుపాటి అద్దాలు పెట్టుకుని ఊళ్లో అడుగుపెట్టాడు రాఘవయ్య.

మళ్ళీ వెనుకటి రాజసం ఉట్టి పడుతోంది ఆ ముఖంలో. మునుపటి ఠీవి వచ్చింది ఆనడకితో దారంట పేరుపేరున పలకరించాడందర్నీ.

"సూర్యం ! మురికి కాలువ పెద్దదిగా వుంది. జాగ్రత్తగా అడుగెయ్ ! తాను ముందే దాటి వెనకాల వస్తున్న సూర్యానికి సలహా ఇచ్చాడు.

మాస్టారులోని మార్పు సంతోషంతో విప్పారింది సూర్యం ముఖం.

ఆ ఆనందం కోసమే ఇన్నాళ్ళూ తపించిన రాధిక-రాఘవయ్య పేరున రామాలయంలో అర్చన చేయించి. ఊరందరికీ పులిహోర, ప్రసాదం పంచిపెట్టింది.

మొన్నటివరకూ రాఘవయ్యను చూసి గేలి చేసిన గుంట నక్కలన్నీ ...పంచాయితాఫీసు దగ్గర కూర్చుండి పది మందికి పేపరు వార్తలు చదివి వివరిస్తున్న రాఘవయ్యను చూసి తోక ముడుచుకుని వచ్చిన దారినే వెళ్ళాయి.

తాను ప్రాణంకన్నా మిన్నగా ప్రేమించే తన కన్నకూతురు ఒక ఇంటిదై. ప్రక్కన సూర్యం ... మధువర్కాలతో అల్లంతదూరాన నిలబడ్డపుడు...

"అదేవిటమ్మ రాధీ ! బుగ్గన చుక్క మరీ అంత చిన్నదిగానా పెట్టుకునేది ?" అన్నాడు.

"మొన్నటివరకూ దగ్గరగా వున్న ఆకారాన్నే పోల్చుకోలేకపోయిన నాన్న...ఇపుడింత దూరంలో ఉన్నాకూడా బుగ్గన పెట్టుకున్న చిన్న చుక్కని కూడా చూడగలుతున్నాడు !" - సంతోషంతో ఆనందభాష్పాలు రాల్చింది రాధిక.

దగ్గరగా వచ్చాడు రాఘవయ్య- "ఛ ! ఛా ! ఏడవకూడదు నాన్నా! ఇది మన సాంప్రదాయం మరి ...అందుకేగా నువ్వుపుట్టగానే 'ఆడ' పిల్ల అని పిల్చుకున్నాం ?" కూతురి వీపు నిమురుతూ కంపిత స్వరంతో అన్నాడు రాఘవయ్య.

ఈసారి నిజంగానే ఏడుపొచ్చింది రాధికకు.

*


ఎడ్యుకేషనల్

B.Ed/M.B.A; డైరెక్టుగా 1 సం॥లో B.A./M.A. కోర్సులకు ప్రాస్పెక్టస్ రు. 5/-

ప్రసాద్ కరస్పాండెన్స్ కోర్సెస్.
గుంటూరు-522 006

భూగర్భ జల పరిశోధకులు

పాతాళగంగ కల ప్రదేశములను కనిపెట్టి వాటి లోతు వ్యవసాయమునకు సరిపడు జలాధారము చెప్పగలరు. కొత్త బావులు, గొట్టపు బావులు త్రవ్వుటకు ముందు వీరిని సంప్రదించండి

ఎస్ పి ప్రేమచంద్రరావు

వాటర్ డివైనర్ పి. ఎస్. పి
3-6-476, లిబర్టీ రోడ్ కల్పి ప్రింటింగ్ ప్రెస్
హిమాయత్ నగర్ హైదరాబాద్-29 ఫోన్: 61322

డా॥ పి. వి. కె. రావ్, B.A.

వైదిక విద్వాన్ వైద్యాధికారి. సెక్సు స్పెషలిస్టు. వివాహము వాయిదా వేయనవసరములేదు.



సుస్వప్రయోగం సర్వముల. బలహీనత, శీఘ్రస్ఖలన ములకు ఆయుర్వేదచికిత్స. పోసుద్వారా చికిత్స కలదు.

రావూస్ క్లినిక్

టి. ఓ. రోడ 700-తెనాలి
ఫోన్ 1010

Suvarna Agencies Vijayawada

కావలెను

తెలుగు/తెలుగు, ఇంగ్లీషు వ్రాయడం చదవడం తెలిసి, ఓర్పు, హుషారు ఆరోగ్యంకలిగి, కోళ్ళఫారంలో వుంటూ కోళ్ళ పరిశ్రమకు సంబంధించిన ఏ విభాగంలోనైనా బాధ్యతాయుతంగా అప్పగించిన పనులు చేయగలిగిన 35 సం॥ల లోపు వయస్సుగల, కనీసం 5 సం॥లు పని చేయుటకు నాన్ వెజిటేరియన్ బ్రహ్మచారి స్త్రీలు కావలెను. పూర్తి స్వంత వివరాలు కావలసిన జీతం తెల్పుతూ ఈ క్రింది అడ్రసుకు వెంటనే వ్రాయండి నిర్మల్ చికెన్ సెంటర్ నరసింహారావు పేట ఏలూరు-534 006

(సి ఎ-1029)